

ప్రచారంలో భాగంగా డిప్యూటీ స్వకర్ పద్మారావుగౌడ్‌ను సత్కరిస్తున్న మహిళలు



మహిళకు కరచాలనం చేసి ఓటెయ్యాలని కోరుతున్న పద్మారావు గౌడ్

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- అడ్డగుట్టలో డిప్యూటీ స్పీకర్ పద్మారావుకు అడుగడుగునా బ్రహ్మరథం
- భారీ మెజార్టీతో గెలిపిస్తామని మద్దతు తెలిపిన ప్రజలు

అడ్డగుట్ట, అక్టోబర్ 19 : సికింద్రాబాద్‌లోని అన్ని బస్తీ, కాలనీల్లో అభివృద్ధిలో సమతుల్యత సాధించామని, అందుకే అతిపెద్ద మురికివాడగా ప్రాచుర్యం పొందిన అడ్డగుట్ట ప్రాంతం తొమ్మిదేళ్లలో కొత్తరూపు సంతరించుకుందని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం అడ్డగుట్టలో విస్తృతంగా పర్యటించారు. కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, నేతల ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బస్తీ, కాలనీల్లోని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పజ్జన్నకు బొట్టూ పెట్టి...మంగళహారతులతో ఘనస్వాగతం పలికి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వాగ్దానం చేశారు. కళాకారుల నృత్యాలు, ఆటపాటలతో ప్రచారం ముమ్మరంగా సాగింది. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ...తొమ్మిదేళ్లలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని ఆయన అన్నారు. అసలైన అభివృద్ధికి నిదర్శనం బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన అని ఆయన స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఏ నిర్ణయం తీసుకోవాలన్న ఢిల్లీకి వెళ్లాలని, తమకు ఆ అవసరం లేదని ఆయన ఎద్దేవా చేశారు. యాభై ఏళ్లలో ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలను తాము తక్కువ సమయంలో అమలు చేసి చూపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేతలు కిశోర్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, కిరణ్ గౌడ్, త్రినేత్ర గౌడ్, కార్పొరేటర్లు సామల హేమ, రాసూరి సునీత, నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, పార్టీశ్రేణులు నక్కమధు, శ్రీనివాస్ గౌడ్, మధు గౌడవ, సత్తయ్య గౌడ్, పెండెం మనోహర్, ఎల్లయ్యా, పొన్నాల రాజు, అమర్, శివకుమార్, గీత దయాకర్, వసంత, రామప్ప చారీ, దేవయ్యా, మహ్మద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ స్పీకర్ పద్మారావుకు మంగళహారతి పట్టి ఆశీర్వదిస్తున్న మహిళ

## పద్మారావుకు హ్యాట్రిక్ విజయం ఖాయం

సికింద్రాబాద్,అక్టోబర్19: డిప్యూటీ స్పీకర్,సికింద్రాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ ప్రచార పాదయాత్ర గురువారం అడ్డగుట్ట డివిజన్ పరిధిలో జరిగింది.కాగా ఎన్నికల ప్రచారంలో భాగంగా 4వరోజు నిర్వహించిన ప్రచార పాదయాత్రకు సీతాఫల్‌మండి డివిజన్ నుండి కార్పొరేటర్ సామల హేమతో పాటు నాయకులు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.ప్రచారంలో పద్మారావుకు సీతాఫల్‌మండి నాయకుడు నవీన్‌గౌడ్ కూతురు సాఫ్ట్ బాల్ ప్లేయర్ పవల్లిక కారు బొమ్మను బహూకరించారు. పద్మారావుకు హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు.

## నవరాత్రుల ఉత్సవాలకు పద్మారావుగౌడ్‌కు ఆహ్వానం



తమ నివాసంలో నిర్వహించే నవరాత్రుల ఉత్సవాలకు రావాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్‌ను గురువారం ర్రాతి చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయ ఈఓ మహేందర్‌గౌడ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రాలతో పద్మారావుగౌడ్‌తో పాటు ఆయన తనయులు రామేశ్వర్‌గౌడ్,త్రినేత్రగౌడ్ అల్లుడు మన్మోహన్‌గౌడ్‌లను ఆశీర్వదించారు. –సికింద్రాబాద్, అక్టోబర్ 19

## కొనసాగుతున్న శరన్నవరాత్రి పూజలు



పోచమ్మ ముత్యాలమ్మ ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు

సికింద్రాబాద్, అక్టోబర్ 19..మేడిబావిలోని పోచమ్మ ముత్యాలమ్మ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నాల్గో రోజు గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు భక్తులకు అన్నపూర్ణ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



ప్రచారంలో భాగంగా మటన్ కొడుతున్న పద్మారావు గౌడ్



ప్రచారంలో పద్మారావుకు గుమ్మడికాయతో దిష్టి తీస్తున్న పార్టీ అభిమాని



మహిళను ఆప్యాయంగా పలకరిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్



పద్మారావుకు కారు బొమ్మను బహూకరిస్తున్న సాఫ్ట్ బాల్ ప్లేయర్ పవళిక

